# నిజపతపు అంచనాలు

శ్రీ కలిగొట్ల చంద్రరావ్

మధ్యస్థంగా వచ్చేవి మధ్యస్థంగానే పోతవి. ం వున్నంతకాలం మనల్ని అనుసరించేది ప్పుడూ మన జననకాలంలో వుద్భవించేదే ఐ ండాలి. జననకాల్ల...నే తేలిపోతుందా? కళ్ళకి గుపడిపోతుందా? అంటే, అర్థంలేని ప్రశ్నే పోతుంది చిట్ట కి. ఆ తెలిసీ, తెలీకుండా వుండేదే పరమరహాస్యం. యీ రూల్ అందరికీ వర్తిస్తుందా అన్న ప్రశ్నకూడా యిప్పుడే బయలు దేరుతుంది. కాని మధ్యకాలంలో బుద్ధుడిలా జ్ఞానోదయం కలిగినవాళ్లు పోలేగు. ఇంతకీ చెప్పేది అట్లాంటి గుదసిమాత్రం—తలవని తలంపుగా "కుబేర యి అర్థాంతరంగా 'అడుక్కుంటూ' చచ్చిపోయినవాళ్లు మనకి యెంతమందో తెలుసు. ... పుట్టుకతో సంబంధంలేనిది ముఖ్యంగా గు ద్యలో, సంగీతం యిల్లాంటివాటిమా... చెపు...న్నా.

'కుంతిచేతుల్లోంచి భీముడు జారిపడితే క్రింది రాయి పగిలిం'దన్నారు. నిజం మనకు తెలీదు. అంతటి బలశాలి అని మనం చదివే భారతం చెప్పక చెబుతుంది. మనం నమ్మినా నమ్మక పోయినా సరే!

నేను ఎరుగున్నంతవరకు—మా బంధువుల్లో ఒకడు చిన్నతనంలో అంటే మొదటి ఏడాది నుంచి సంగీతం వినపడితే కాళ్లు చేతులు పక్క మీద 'లయ'గా బాదుతూండేవాడు. ఇప్పుడు అమోఘంగా పాడుతాడు. పుట్టుకతోనే యీ వరం తెచ్చుకున్నాడా అనిపిస్తుంది.

'రసికత్వం' కృష్ణమూర్తికి, అతి బాల్యం లోనే చిలవలు పలవలువెయ్యడం మొదలుపెట్టి నయ్—బంతిపోయిందనే నెపంతో గొల్ల పడు చుతో వాది, తిట్లుతిని, వంత తెచ్చుకుని 'అదిగో అక్కడే, నీదగ్గరనే వున్నది' అని డబాయించాడు. 'అక్కడ' అనడంతో ఎంతో వ్యంగ్యం, రసికత్వం వుండితీరిందనే చెప్పాలి. 'లేదు. వుంటే తీసుకో. దొంగతనంకూడా కడుతున్నావ్. తుంటరీ!' అని గొల్లపడుచు గోలచేసింది. 'నే తీస్తానుండు' అని కృష్ణుడు చొరవగా ఆమె 'వక్షం' అంతా తడిమి మాయచేత 'లేనిపోని' బంతి సృష్టించి పరువు నిలువుకున్నాడు. ఇందులో మెచ్చుకోతగ్గది 'లెంపకాయ ... సరికాదా పైగా గొల్లపడు ... ఒకవిధమైన ప్రేమ, అనురాగం అన్నీ పరుసగా పుట్టుకొస్తవికూడా. చూడండి చివరకి ... రసికా గ్రేసరుడౌతాడో!

మామ ... ...యన భార్యతాలూకు ఎవడో ... అతడు (చిన్నతనంలో) తినుబండారాలు ... పట్టినా వాటితో ఏమీ పనిలేనట్లుగా 'రంయ్'మంటూ వంటింట్లోకిపోయి ఏ బెల్లమో, ఏదో చాటుగా తీసుకుతింటూండేవాడట. యీ ప్రకృతే రాను రాను వృద్ధిపొంది 'కాణి' కాణ్ణుంచి 'కాసులు' కొట్టేసే గజగజాణ్ణి చేసిపారేసిందట.

ఇల్లాగే మరొకడు నడవలేని బాల్యావస్థలో వుండినాకూడా పాకుతూ 'కత్తిపీట' దగ్గరగా

పోయి అటూ, ఇటూ ఆడించేవాడట ప్రమాద మేమోనని పెద్దవాళ్లు జంకినా రోజుకొకసారైనా ఆ కత్తిపీట ముట్టుకోకుండా వుండలేకపోయేవాడు కొద్దిప[illegible] ప్రాయంవచ్చాక ఇంట్లో ఎవళ్ళ మీదేనా కోపంవస్తే 'కత్తిపీటో', కొడవలో ఎత్తేవాడట—ఇంతకీ చెప్పొచ్చేదేమంటే ఆవ్యక్తి ఎనిమిది 'ఖూనీ'లుచేసి, జైలుజీవితం గడిపి ఆఖరికి తనే తన జీవితాన్ని కత్తిపాలు చేసుకున్నాడు

ఇహ విద్యవిషయం చూద్దాం

"యీమధ్య నేను ఎన్నో చూస్తున్నాన శ్రీమంతుల్లో ముఖ్యంగా వైశ్యులు కొడుకుల్ని ప్రథమంగా బళ్లో చదువులకి వేసేప్పుడు గొప్పగా బాణాసంచాలతో, ఎక్కువడబ్బు ఖర్చుచేసి వూరేగించడం నాకొకటే అనుమానంతోచింది యీ చదువుల వూరేగింపులు, వుత్సవాలూ—రోడ్డేపోయే జనాన్ని ఆనందపర్చడానికా, వాళ్ళ కొడుకుల చదువుల సంబరాలు అంత గొప్పగానే దేదీప్యమానమౌతా యని వ్యక్తపర్చేందుకా"అని మా ఆచారి యీ సందర్భంలో నాకు సమాధాన మిచ్చాడు ఇదంతా ఎందుకంటే! ఎందుకూ కాదు—నీలాంటివాళ్లకి అడుగడుక్కి అనుమానాలు కల్పించడానికి" అ।

అసలు ఫలితం మేమంటే ఎన్ని వుత్సవాలు చేసినా, వాహనాలు ఘొక్కించినా ఆ చదువు ప్రారంభంనుంచి వాళ్లు నేర్చుకునేది—గజం బట్టకి రెండంగుళాల నర నఖిలీచేసే ఎదటివాళ్ళకళ్ళల్లో కారాలు జల్లడం, వీశెకి మూడు ఏబలాలు తూకం గమ్మత్తుగా రప్పించడం, ఐనసరకు దాచి అదనుతో అధికలాభాలు చేసుకోవడం ఇంతే! ఎంత ఇంగ్లీషుచదువులున్నా 'బెల్లం', 'చింతపండు' ధరలహెచ్చుతగ్గుల కలలోకూడా వాకబుచేస్తూనేవుంటాడు

ఉదాహరణకి చెబుతున్నా నిరుడు ఒక సరదాయైన 'టూరింగు' సెట్టు మాది బాగుండి ఒక షావుకారు స్నేహితుడుకూ వున్నాడు ఒకనాడు మాతో కొందరు పట్నమంతా తిరిగి మా బసకివచ్చేసరికి షావుకారు తల మోకాళ్ళమీద ఆన్చి దీర్ఘంగా నిట్టూర్పులు విడుస్తున్నాడు కారణం ఏమని? అందరూ బలవంతంచేస్తే, మా అయ్యా భలే దెబ్బతిన్నాడు చింతపండు మణుగు ఏడురూపాయల ధరని బోలెడు సరుకు దింపుకున్నాడు యివ్వాళ మార్కెట్టులో నాలున్నరకి దిగింది మాఅయ్యని చూడాలి ఇంటికిపోతాను" అని దీనంగా సమాధాన మిచ్చాడు—రైల్లో ప్రయాణంచేస్తూంటే షావుకారుదగ్గర కూర్చోవడం నాకు మహా చెడ్డ మంట

ముఖ్యంగా 'విద్య' అనేది పుట్టుకతోనే రావాలికదూ! మనలోకూడా అనేకమంది వున్నారు ఎందుకలేరు?

ఉదాహరణకి ఇంగ్లీషు రచయిత 'మెకాలే'ని చూద్దాం మూడవఏటకూడా ఇతను పడుకుని, ఒకచేతితో రొట్టె మరొకచేతితో వెన్నపుచ్చుకుని క్రింద పుస్తకాన్ని చూస్తూవుండేవాడట తల్లి ఒకనాడు 'మెకాలే'తో నువ్వు రొట్టె, వెన్న మాట మర్చిపోయి బాగా చదవాలి సుమా!" అని అన్నప్పుడు అతడు చెప్పిన సమాధానం ప్రతీ బాలుడికి ఆదర్శంగా ఉంది